ప్రజాశక్తి

శుక్రవారం 17 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

'కూలి'న బతుకులు

- ఊడిపడిన ట్రాక్టర్ ట్రాలీ
- ఇద్దరు పచ్చాకు కూలీలు మృతి
- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-బేస్తవారిపేట

పచ్చాకు కూలీలు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ డోర్ ఊడిపడటంతో దానిపై కూలీలు కిందపడ్డారు. ఈ ప్రమాదంలో దళితులైన ఇద్దరు కూలీలు మృతిచెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మల్లాపురం వెళ్లే రోడ్డులో కలగట్ల గ్రామం వద్ద గురువారం ఉదయం జరిగింది.

మార్కాపురం మండలం, భూపతిపల్లి గ్రామానికి చెందిన 23 మంది వ్యవసాయ కూలీలతో మల్లాపురం గ్రామానికి చెందిన రైతు తెల్ల గొర్ల గురయ్యా సొంత ట్రాక్టర్లో పొగాకు పచ్చాకు కొట్టించేందుకు మల్లాపురం వెళుతున్నారు. కలగట్ల గ్రామం వద్దకు వచ్చేసరికి ట్రాక్టర్ ట్రాలీ ఊడి కిందపడింది. దీంతో దానిపై కూర్చున్న ఐదుగురు కూలీలు కిందపడ్డారు. ప్రమాదంలో చెందిన మెండెం కాశయ్య (58), మల్లాపురం శ్రీను (47), నాగేశ్వరరావు, మల్లాపురం సుబ్బయ్య, మల్లాపురం బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కాశయ్య, శ్రీను పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. గాయపడ్డ మల్లాపురం సుబ్బయ్య, మల్లాపురం బాలయ్యలను మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న భూపతిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. వైద్యశాలలో బంధువుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు కంభం ప్రభుత్వ వైద్యశాల చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం కంభం ప్రభుత్వ వైద్యశాలలో ▶ 3లో

తీరంలో ఘోరం..

- 'పాకల'లో రెండు చోట్ల అలల ఉధృతికి నలుగురు గల్లంతు
- ముగ్గురి మృతదేహాలు బయటకు..
- మరొకరి ఆచూకీ కోసం గాలింపు
- తీరంలో పరిశీలించిన మంత్రి, ఎస్పీ

బీచ్‌లో ప్రమాదం జరగక ముందు దిగిన ఫొటో.. సర్కిల్‌లో మృతిచెందిన జోషిక, యామిని, మాధవ

ప్రజాశక్తి-శింగరాయకొండ, పొన్నలూరు

శింగరాయకొండ మండలంలోని పాకల సముద్ర తీరం గురువారం తీరని విషాదాన్ని మిగిల్చింది. ఒకే తీరంలో రెండు చోట్ల వచ్చిన అలల ఉధృతికి సరదాగా విహారానికి వచ్చిన నలుగురు గల్లంతయ్యారు. ముగ్గురి మృతదేహాలు వెలుగుచూశాయి. మరొకరి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. మృతిచెందిన ముగ్గురూ బంధువులు. వీరిలో యువకుడికి వివాహమై మూడు నెలలే అయ్యింది. ఈ ప్రమాదంలో ఇతని భార్య కూడా అలల్లో చిక్కుకోగా పోలీసులు, మత్స్యకారులు కాపాడారు.

పొన్నలూరు మండలం, శివన్నపాలెం గ్రామానికి చెందిన నాసిన మాధవ (26), అతని సతీమణి నవ్య, ఆయన చెల్లి నాసిన జోషిక (16), బంధువు కొండా బత్తిన యామిని(19) సముద్ర తీరానికి సరదాగా వచ్చారు. నలుగురూ అక్కడ మునుగుతున్న సమయంలో అలల తాకిడికి ఒక్కసారిగా కొట్టుకుపోయారు. వీరిలో మాధవ, జోషిక, యామిని అక్కడికక్కడే మృతిచెందారు. మాధవ సతీమణి నవ్య మాత్రం ఆ అలల్లో చిక్కుకొని పెద్దగా కేకలు వేసింది. అక్కడే ఉన్న మెరైన్ పోలీసులు, మత్స్యకారులు నవ్యను కాపాడారు. మాధవ, జోషిక, యామిని మాత్రం అక్కడికక్కడే మతి చెందారు. ఈ ముగ్గురినీ మెరైన్ పోలీసులు, మత్స్యకారులు బోట్లో బయటకు తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేయాలని ప్రయత్నించారు. అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించుకున్నారు. మృతదేహాలను కందుకూరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కూత వేటు దూరంలో..

పాకల తీరంలో ఈ ప్రమాదం జరిగిన కూత వేటు దూరంలోనే శింగరాయకొండ గ్రామ పంచాయతీలోని శ్రీరాంనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తమ్మిశెట్టి పవన్(21) సముద్ర స్నానం చేస్తుండగా అలల ఉధృతికి కొట్టుకుపోయారు. అతని మిత్రులు పెద్దగా కేకలు వేశారు. పోలీసులు, మత్స్యకారులు అక్కడికి చేరుకొనే ▶ 3లో

మృతదేహాలను పరిశీలిస్తున్న మంత్రి స్వామి, ఎస్పీ దామోదర్

ప్రమాదం జరిగిన తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి స్వామి, ఎస్పీ దామోదర్

రోడ్డుప్రమాదాల నివారణకు కృషి

- వాహన చోదకులకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ వెంకటమురళి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహన చోదకులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులకు సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కార్యాలయంలో రహదారి భద్రతకి సంబంధించిన ప్రచార బ్యానర్స్, పోస్టర్స్‌ను ఆయన అధికారులతో కలసి విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదాల సంఖ్యను జీరోకు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కషి చెయ్యాలని కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో రహదారి భద్రత పై అవగాహన పెంచేందుకు గానూ రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్ మరియు వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామరెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ఎస్ శేషుకుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ, రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజాసాల్మన్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

www.kimshospitals.com

KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES

మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



13 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం

డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి

డా॥ బి.విశాల్

MBBS,DNB,M.Ch (Vascular Surgery.MMC, Chennai) Consultant Vascular & Endovascular Surgeon

తేది : 19-01-2025 ఆదివారం

కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు

ఉ॥10గం॥ నుండి సా॥ 4గం॥. వరకు అందుబాటులో ఉంటారు

వివరములకు: 08592-667788, 70958 78686

పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

పంటలు సాగు చేసిన రైతులు తమ వివరాలు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఇచ్చి ఈ-పంటలో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని టంగుటూరు వ్యవసాయాధికారి జి. స్వర్ణలత తెలిపారు. మండలంలోని మర్లపాడు, కందులూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామాలలో సాగుచేసిన వరి, కంది పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు "ట్రైసైక్లో జోల్" అనే పొడి మందును ఒక ఎకరానికి 100 గ్రాములు చొప్పున తగిన నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాల వలన శనగ పంట సాగు చేయడం ఆలస్యం అవుతున్న కారణంగా శనగ పంటకు తుప్పు తెగులు వచ్చే అవకాశం ఉందని, రైతులు తొలి దశనుండి తెగులు ముందు "హెక్సాకొనజోల్" 500 మీ.లీ. ఒక ఎకరానికి పిచికారీ చేసుకున్నట్లయితే తెగులును నివారించ వచ్చున్నారు. శనగ పంట పూత దశలో పొటాసియం నైట్రేట్ (13.0.45) పిచికారీ చేసుకుంటే దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. మట్టి పరీక్షలు ఆధారంగా రసాయన ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రైతు శిక్షణా కేంద్రం డీడీఏ యస్.రామ మోహన, ఏడీఏ జె.వెంకట రావు, ఏవో శైలజా రాణి, గ్రామ వ్యవసాయ శాఖ సాహాయకులు ఎ.శ్రీనివాస రెడ్డి, ఉద్యాన సహాయకురాలు సి.హెచ్.సుజాత, విస్తరణ అధికారి యస్.వేంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, చంద్రపాడు గ్రామం, ప్రస్తుతం మయూరి నగర్, మియాపూర్, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం నివాసినైన వాకా సుపేంద్ర రెడ్డి తండ్రి చంద్రశేఖర్ రెడ్డి అను నేను యావన్మంది ప్రజానీకానికి ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా.

నేను తేది 09-01-2025న ఉదయం సుమారు 11 గంటల సమయంలో నా స్వంత పనుల నిమిత్తం ఒంగోలుకు వచ్చి, అంజయ్య రోడ్డు నుండి కోర్టు సెంటర్ కు ఆటోలో బయలుదేరి, కోర్టు సెంటర్ కు చేరుకొని చూసుకొనగా నాతో పాటుగా వెంట తెచ్చుకున్న నాకు హక్కు గల స్థిరాస్థికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా తేది 01-11-2004న రాజేంద్ర నగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం. 11071/2004 మరియు తేది 10-10-2005న రాజేంద్ర నగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం.15281/2005ర్లుగా రిజిష్టర్ కాబడిన ఒరిజనల్ విక్రయ దస్తావేజులు పోయినవి. కావున సదరు పై తెలిపిన ఒరిజనల్ దస్తావేజులు ఎవరికైన నూ దొరికిన యెడల దిగువ అడ్రస్ నందు తెలియ జేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

ఒంగోలు,
తేది 16-01-2025.

ఇట్లు
వాకా సుపేంద్రరెడ్డి
S/o చంద్రశేఖర్ రెడ్డి.
సెల్ : **9885591438**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఏ.నెంబర్:995/2024
ఇన్
ఓ.ఎస్.నెంబర్:168/2023

విజయ బ్యాంక్, పొదిలి బ్రాంచ్, Now Merged బ్యాంక్ ఆఫ్ బరోడా పొదిలి బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...వాది

వర్సెస్

కంది ఆదిలక్ష్మి మరియు ఒకరు ...ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది : కంది ఆదిలక్ష్మి, భర్త వెంకటేశ్వర్లు, 53 సం.లు, హిందువు, ల్యాండ్ హోల్డర్,
నివాసం : డోర్ నెంబర్:10-5, పవర్ ఆఫీస్ రోడ్డు, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా
2వ ప్రతివాది : కంది వెంకటేశ్వర్లు, తండ్రి వెంకట రెడ్డి, వయసు 59 సం.లు, హిందువు, వ్యాపారం,
నివాసం : డోర్ నెంబర్ 10-5, పవర్ ఆఫీస్ రోడ్డు, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతివాదులు అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది:24-01-2025న ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరుపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షము దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం : పొదిలి
తేది : 15-01-2025
వాయిదా తేదీ : 24-01-2025

ఇట్లు
షేక్ సలీం బాషా,
అడ్వకేట్,
పొదిలి(గ్రా),మండలం,ప్రకాశం జిల్లా.
ఫోన్ : 9966154786.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.S.No: 51/2024

గుడురి గురవయ్య చనిపోయారు
గుడురి ఫాతిమా మరియు ఒకరు ..వాదులు

వర్సస్

పులి ప్రసాద్ మరియు ఇతరులు ..ప్రతివాదులు

టు,

ప్రతివాది చిరునామా

1వ (ప్రతివాది) పులి ప్రసాద్ తండ్రి రత్నం, వయసు సుమారు 47 సంవత్సరాలు, హిందూ,వ్యవసాయం, చోల్లవీడు గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 24వ తేదీ జనవరి నెల 2025 సం.లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు దావావిమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మార్కాపురం
తేదీ : 15-01-2025

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాదుల తరుపు అడ్వకేట్
సెల్ నెం. **9346513649**

గ్రామ పంచాయతి కార్యాలయము - కొండమూరు
బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.నెం.5/2025 **తేది: 16-01-2025.**

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండంలం, కొండమూరు గ్రామ పంచాయతీకి చెందిన 95.08 ఎకరాల విస్తీర్ణము కలిగిన మైనర్ ఇరిగేషన్ చెరువు యందు చేపలు వేసి పెంచి పట్టుకొనే హక్కు కొరకు 143 ఫ సలీలకు అనగా 01-02-2025 నుండి 31-01-2027 వరకు అనగా రెండు సంవత్సరములకు, పంచాయతీ కార్యాలయము కొండమూరు వద్ద శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి, బాపట్ల వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో 22-01-2025 మధ్యాహ్నం 2.00 గంటలకు బహిరంగ వేలము జరుపబడును'. ఆసక్తి కలిగిన టెండర్ దారులు పాల్గొనవచ్చును. టెండరు ధరావత్తు గా రూ.200,000/-లు పంచాయతీ కార్యదర్శి గారికి ఇచ్చి నమోదు చేయించుకుని బహిరంగ వేలములో పాల్గొనవచ్చును.టెండరు పొందిన టెండరు దారు ఒకేసారి పూర్తి మొత్తం చెల్లించవలయును.ఇతర వివరములు, షరతులు, కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

శ్రీ గరిక మరియ ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి,కొండమూరు
(జె.పంగులూరు మండలం)
సెల్ : **9963403566**

సం// శ్రీమతి బండి శివకుమారి
గ్రామ పంచాయతి సర్పంచ్.కొండమూరు
జనకవరం పంగులూరు మండలం
బాపట్ల జిల్లా.

చీరాల పురపాలక సంఘం - చీరాల

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం.9/2024-25/JTO మేరకు తేది.17-01-2025న సాయంత్రం 4.30 గంటలకు ఓపెన్ చేయవలసిన టెండర్లను తేది.24-01-2025న సాయంత్రం 4:00 గంటల వరకు పొడిగించడమైనది.

ఇట్లు
సం//కమీషనరు
చీరాల పురపాలక సంఘం

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, కోటిపల్లి (గ్రా), కొల్లూరు (మం) యందు గల శ్రీ సోమశేఖరస్వామి దేవస్థానము నందు క్రింద తెలిపిన పనులకు గాను రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యుల్సును ది.17-1-2025 నుండి ది.31-1-2025 సాయంత్రం గం 4-00 లు వరకు మా కార్యాలయము నందు పొందవచ్చును. టెండరు ధరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు డి.డి. గాని నగదు చెల్లించి రసీదును గాని జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.01-02-2025 ఉదయం 12-00 లు వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం 04-00లకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు దేవస్థాన కార్యాలయము పనిదినములలో సంప్రదించగలరు.

పనిపేరు	అంచనా విలువ	టెండర్ ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు	పని పూర్తిచేయు కాలము
1.దేవస్థానం అభివృద్ధి పనులు నిర్మాణము	రూ.5,00,000	రూ.5000	రూ.1000	2 నెలలు
2.మురుగు కాలువ మరియు గేటు నిర్మాణము	రూ.5,00,000	రూ.5000	రూ.1000	2 నెలలు

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా, మర్రిపూడి మండలం, శివరాయునిపేట గ్రామస్తుడైన బండారి దయానంద్, తండ్రి రమేష్ అను నేను తేది : 17-12-2024 ఒంగోలు నుండి పొదిలికి పోవు బస్సులో మర్రిచెట్లపాలెం గ్రామానికి వెళ్ళుచుండగా బస్సులో నా బ్యాగ్‌ను ఎవరో దొంగిలించారు. అందులో నా బట్టలు మరియు నాపాస్‌పోర్ట్ మిగతా కొని వస్తువులు ఉన్నవి. నాపాస్‌పోర్టు నెం :W0561878, 19/04/2022 రుగల ఈ పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు
బండారి దయానంద్
తండ్రి రమేష్
డోర్ నెం : **3-108/ఏ**
శివరాయునిపేట గ్రామము,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా
సెల్ నెం : **9392970496**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No: 1768/2024, 1769/2024,1770/2024
O.S. No: 19/2012

తంగిరాల అయ్యన్న ...... పిటిషనర్

V/s

తంగిరాల వెంకటస్వామి మరికొందరు ..... రెస్పాండెంట్లు

To

R4) దూపాటి మస్తాన్ తండ్రి పెద్ద ఖాదరు
R/o మక్కెనవారిపాలెం, బాపట్ల జిల్లా.
R5) తంగిరాల సత్యవతి భర్త సీమాన్,
R/o చెన్నుపల్లి గ్రామం, బాపట్ల జిల్లా

పై నంబరు దావాలో చనిపోయిన మూడవ ప్రతివాదికి వారసులుగా మిమ్ములను చేర్పించమని , పిటీషను పెట్టడానికి అయిన ఆలస్యమును క్షమించమని కోరుచూ పై పిటీషన్లు దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది : 14-02-2025 న ఉదయం 10.30 గంటలు నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది లేనిచో పిటిషన్లు మీ పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్, అద్దంకి.



దేవదాయ ధర్మదాయ శాఖ: ఆంధ్ర ప్రదేశ్

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము

మిట్టపాలెం (గ్రామం), కోవిలంపాడు పోస్ట్, సి.యస్.పురం(మం), ప్రకాశం జిల్లా.
టెండర్ నోటిసు నెం:**2024-2025,** తేది.**16-01-2025**

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్ట్, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానములో తేది.20-02-2025 నుండి తేది.26-02-2025 వరకు జరగబోవు శ్రీ స్వామివారి 67వ మహాశివరాత్రి మహోత్సవములకు ఈ క్రింది పేర్కొనబడిన ఐటములు సప్లై చేయుటకు సీల్డ్ టెండర్లు కోరడమైనది.

1. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, మైకులు ఏర్పాటు చేయుటకు.
2. గుడ్డ పందిర్లు, షామియానాలు, హై రర్స్ సామానులు, స్టీలు బల్లలు, నీళ్ల డ్రమ్ములు వగైరాలు సప్లై చేయుటకు.
3. బ్రహ్మోత్సవముల సందర్భంగా పుష్పములు సరఫరా, కళ్యాణం కొరకు స్టేజి ఏర్పాటు, గర్భగుడి అలంకరణ..
4. సున్నపు పూతలు వేయుట (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
5. పెయింటింగ్ మరియు కలరింగ్ (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
6. భక్తుల సౌకర్యార్థం ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయుటకు,
7. పార్కింగ్ ప్లేస్ క్లియరెన్స్, జంగిల్ క్లియరెన్స్ మరియు వివిధ మరమత్తుల నిమిత్తం (మైనర్ వర్క్స్)
8. ఎన్.యం.ఆర్ & సానిటేషన్ సిబ్బందిని సరఫరా చేయుట.
9. ఫోటోలు, వీడియో తీయుట మరియు ఆల్బమ్ తయారు చేయుట

సీల్డు టెండరు ఫామ్స్ ను తేది.21-01-2025 న అనగా మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణ అధికారి వారిచే సీల్డు టెండర్లు తెరవబడును. దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో రూ.500/-చెల్లించి చెల్లించి సీల్డు టెండరు ఫామ్స్ ను పొందగలరు. పూర్తిచేసిన సీల్డు టెండరు ఫామ్స్ ను తేది.21-01-2025 మంగళవారం మధ్యాహ్నం 02.00 గంటల లోపల 1వ ఐటమ్ నుండి 2వ ఐటమ్ వరకు రూ 25000/- 3వ ఐటమ్ నుండి 9వ ఐటమ్ వరకు రూ 5000/- చొప్పున నగదు లేదా దేవస్థానం పేరు మీద డి.డి. తో జతపరిచి దేవస్థానం కార్యాలయం నందు ఇవ్వవలెను. ఐటము 1,2 లను కోడ్ చేయువారు షాప్ పేరుతో అకౌంటు ఉండవలెను. మరిన్ని వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించి తెలుసుకొనగలరు.

శ్రీ స్వామి వారి సేవలో
వ్యవస్థాపక ఛైర్మన్

మిట్టపాలెం
తేది:16-01-2025

శ్రీ స్వామి వారి సేవలో
కార్యనిర్వహణాదికారి

జనరల్ నోటీస్

నా క్లయింటు అయిన గంటా శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకట రెడ్డి, బ్యాంకు కాలనీ, విశ్వనాధపురం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా వారు యిచ్చిన సంజాయిషీ పురస్కరించుకొని యావన్మందికి తెలియజేయుట ఏమనగా,

ప్రకాశం జిల్లా, దర్శి మండలం, తూర్పు చౌట పాలెం గ్రామానికి చెందిన మూల రాజశేఖర్ రెడ్డి తండ్రి పెద్ద వెంకటేశ్వర రెడ్డి గారు, ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, పొదిలి గ్రామ సర్వేనెంబర్:187, దాఖలా విస్తీర్ణం య. 0-05 సెంట్లు గల ఖాళీస్థలమును (దస్తావేజు నెం:1822/ 2023) కొనుగోలు చేసి స్వాధీనంలో ఉన్నారు.

సదరు స్థలమును నా క్లైంట్ అయిన గంటా శ్రీనివాస రెడ్డి గారు, మూల రాజశేఖర్ రెడ్డి గారి వద్ద కొనుగోలు చేసి, అగ్రిమెంట్ చేసుకొని, రిజిస్టర్ చేసుకుంటే సిద్ధముగా ఉన్నారు. కావున సదరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికి అయినను అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, పేచీలు గాని, తగాదాలు గానీ, కోర్టు కేసులు గానీ, అగ్రిమెంట్లు గానీ, తణాఖాలు గానీ, బ్యాంకు రుణములు గాని ఏమైనా ఉన్నచో నా క్లయింటుకు గాని, నాకు గాని, ఈ తేదీ మొదలు వారం రోజులలో తెలియపరచగలరు. లేని యెడల నా క్లయింటు పై సదరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి సంబంధించి ఎటువంటి సివిల్ కేసులు గాని, క్రిమినల్ కేసులు గాని చట్ట పరంగా బద్ధపరచజాలదు. కావున యావన్మందికి తెలియజేయడం అయినది. షెడ్యూలు ప్రకాశం జిల్లా, ఒంగోలు రి.డి పొదిలి స.డి. లోని పొదిలి మండలంలోని, పొదిలి గ్రామపంచాయతీ ఏరియాలోని పొదిలి గ్రామ నెంబర్:187రు గల దాఖలా య. 0-07 సెంట్లులో వ్యష్టిన నాకు హక్కు కలిగి నీకు నేను విక్రయించిన విక్రయ విస్తీర్ణం య. 0-05 సెంట్లు లేక 242 చదరపు గజములు గల 11వ వార్డు స్టేట్ బ్యాంక్ కాలనీ రెసిడెన్షియల్ ఏరియాలోని ఖాళీ స్థలమునకు హద్దులు:-

తూర్పు : పొదిలి వెంకట నారాయణరావు గారి స్థలము
దక్షిణం : రోడ్డు
పడమర : వద్దిపాటి గురు బ్రహ్మం గారు ఇతరులకు విక్రయించిన స్థలము
ఉత్తరం : దివ్వెల సుబ్బరాయుడు కొంత,
మాకినేని నారాయణరావు గారి భూమి కొంత.

ఈ హద్దులలోని తూర్పు - పడమర -39 అడుగులు, ఉత్తరం - దక్షిణం - 56 అడుగులు లేక య. 0-05 సెంట్లు లేక 242 చదరపు గజములు ఐదు సెంట్లు గల ఖాళీ స్థలమున్నూ ఈ స్థలమునకు పూర్వపు మామూలు మార్గములు మామూలు రాకపోకల హక్కులతో సహా యున్నూ.

ప్రదేశము: పొదిలి
తేదీ:17-01-2025.

ఇట్లు
బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.

తీరంలో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

సమయానికే పవన్ గల్లంతైపోయాడు. పవను వెతుకులాడేందుకు మత్స్యకారులు తీవ్ర ప్రయత్నాలు మొదలుపెట్టారు. గురువారం రాత్రి అయినప్పటికీ పవన్ ఆచూకీ కానరాలేదు. ఘటనా స్థలాన్ని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ, సచివాలయ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎస్పీ ఏఆర్.దామోదర్, ఒంగోలు ఆర్డీవో ప్రసన్నలక్ష్మి, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును స్థానికులనడిగి తెలుసుకున్నారు. సముద్రంలో గల్లంతైన పవన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. వెతుకులాడేందుకు తీవ్రంగా ప్రయత్నం చేయాలని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సూచించారు. పొన్నలూరుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని సూచించారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ ఈ బీచ్‌లో ప్రమాదాల నివారణకు త్వరలో ఒక నిర్ణయం తీసుకొని జాగ్రత్తగా ఉండేటట్లు చూస్తామన్నారు.

పెళ్లయిన మూడు నెలలకే..

పొన్నలూరు మండలం, శివన్నపాలెం గ్రామానికి చెందిన నాసిన మాధవ (26), నవ్యకు వివాహమై.. మూడు నెలలే అయ్యింది. దీంతో మాధవ భార్యతో కలిసి అత్తగారి ఊరైన కొల్లగుంట గ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరానికి సరదాగా వచ్చారు. సముద్రంలో అలల తాకిడికి ఇద్దరూ గల్లంతయ్యారు. నవ్య కేకలు వేయడంతో మెరైన్ పోలీసులు, మత్స్యకారులు కాపాడారు. మాధవ మాత్రం కొట్టుకుపోయారు. కాసేపటికి అతడి మృతదేహం ఒడ్డుకు వచ్చింది. పెళ్లయిన మూడు నెలలకే కళ్ల ముందే భర్త మృతిచెందడంతో నవ్య తల్లడిల్లిపోయింది.

కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయ్యి..

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరాం నగర్‌కు చెందిన తమ్మిశెట్టి పవన్ కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించాడు. ఉద్యోగం వచ్చాక వచ్చిన తొలి పెద్ద పండగకు శింగరాయకొండకు వచ్చి మూడు రోజుల పాటు కుటుంబ సభ్యుల దగ్గరే ఉన్నారు. గురువారం రాత్రి హైదరాబాద్ వెళ్లాల్సి ఉంది. అలా పాకల సముద్ర తీరానికి వెళదామని స్నేహితులు చెప్పడంతో అలా వెళ్లి.. ఇలా వచ్చేద్దామని అనుకొని వెళ్లిన పవన్ సముద్రంలో స్నానం చేస్తూ గల్లంతయ్యాడు. ఉద్యోగం వచ్చి తల్లిదండ్రులకు అండగా ఉండాలని భావించగా.. చివరకు సముద్రంలో గల్లంతైపోవడంతో ఆ కుటుంబసభ్యులు తల్లడిల్లిపోతున్నారు.

కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి స్వామి

మృతుల కుటుంబసభ్యులకు మంత్రి పరామర్శ

శింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో మృతి చెందిన పొన్నలూరు మండలం శివన్నపాలెం గ్రామానికి చెందిన నోసిన మాధవ, నోసిన జోషిక, కొండాబత్తిన యామిని మృతదేహాలు కందుకూరు ఏరియా వైద్యశాలల్లో ఉండగా గురువారం రాత్రి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సందర్శించారు. ఏరియా వైద్యశాలకు వెళ్లి మృతదేహాలని పరిశీలించారు. అక్కడే ఉన్న మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాధవకి పెళ్లయిన మూడు నెలలకే ఇలా జరగటం బాధాకరమని ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఓదార్చారు. వీరి వెంట కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పొన్నలూరు మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్ఐ బి.మహేంద్ర ఉన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - వేటపాలెం

వేటపాలెం మండలం రామన్నపేట శివారు ప్రాంతంలో పే కాట శిబిరంపై గురువారం దాడులు నిర్వహించి ఏడుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,020 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బ్రిడ్జిపై గుంత

ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రమాదకరంగా మారిన గుంత

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి-గంగవరం రోడ్డులోని హిందూ స్మశాన వాటిక ఎదుట ఉన్న బ్రిడ్జిపై భారీ గుంత ప్రమాదకరంగా మారింది. ఏడేళ్ల క్రితం గంగవరం నుంచి చీమకుర్తి వరకు రోడ్డు నిర్మించారు. ఇందులో భాగంగా హిందూ స్మశాన వాటిక ఎదుట కాలువపై బ్రిడ్జి నిర్మించారు. అయితే గత రెండేళ్లుగా బ్రిడ్జిపై సిమెంటు ఊడిపోయి శ్లాబ్ చువ్వలు బయటపడి గొయ్యి ఏర్పడింది. గతంలో ఈ విషయమై ప్రజాశక్తిలో వార్త కూడా ప్రచురితం కాగా ఆర్అండ్‌బి అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. అయితే మరమ్మతులు సక్రమంగా చేయకపోవడంతో గత ఏడాది నుంచి తిరిగి అదే స్థానంలో భారీ గొయ్యి ఏర్పడింది. చీమకుర్తి-గంగవరం రోడ్డు మీదుగా ప్రతిరోజూ వందలాది వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. అయితే బ్రిడ్జిపై గొయ్యి కనిపించక పలు ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. మొదట చిన్నగా ఉన్న గొయ్యి క్రమంగా పెద్దదిగా మారింది. స్లాబ్‌లో ఉన్న చువ్వలు కూడా బయటపడ్డాయి. ఇదే రోడ్డు గుండా ప్రతిరోజు ఉన్నతాధికారులు నుంచి పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా ప్రయాణిస్తుంటారు. బ్రిడ్జికి మరమ్మతులు చేయాలన్న ఆలోచన వారికి రావడం లేదు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి తక్షణం బ్రిడ్జిపై ఏర్పడిన గొయ్యికి శాశ్వత మరమ్మతులు చేయాలని, లేకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పలువురు పేర్కొన్నారు.

'కూలి'న బతుకులు

(మొదటిపేజీ తరువాయి)

మృతదేహాలను పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూలి కోసం వచ్చి..

గత మూడు రోజులుగా పొగాకు పనుల నిమిత్తం మర్రాపురం మండలం భూపతిపల్లి గ్రామానికి చెందిన దళిత కూలీలు ఉదయాన్నే తెల్లవారుజామున గజగజ వణికే చలిని సైతం లెక్కచేయకుండా 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి పొలం పనులు చేసుకుని వెళ్తున్నారు. గత రెండు రోజులుగా సుమారు 20 మంది కూలీలతో రోజువారి పనులకు వస్తున్న భూపతిపల్లి గ్రామస్తులకు ఈ గురువారం ట్రాక్టర్ ప్రమాదం రూపంలో విషాదం నింపింది. ఉదయం ఆరు గంటల సమయంలో ట్రాక్టర్‌లో 20 మంది కూలీలను తీసుకొని మల్లాపురం వైపు పొలాలకు వెళ్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీ వెనకవైపు డోరు వెనక్కి ఓపెన్ చేసి తాడుతో కట్టారు. రోడ్డుకుదుపులతో తాడు తెగి వెనక కూర్చున్న మల్లాపురం శ్రీను(47), మెడం కాశయ్య(58), మరో ముగ్గురు కూలీలు రోడ్డుపై పడిపోయారు. తీవ్రంగా గాయాలపాలయ్యారు. వైద్యశాల తరలించే లోపే శ్రీను, కాశయ్య మతి చెందారు. ఈ ఇద్దరు దళిత కుటుంబానికి చెందిన వారు. శ్రీను కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉంది. శ్రీనుకు భార్య, ముగ్గురు కు మార్తెలు ఉన్నారు. మతుడు శ్రీను కూలి పనులు చేసుకుంటూ కుటుంబ బాధ్యతలు మోస్తూ.. కుమార్తెలను చదివిస్తున్నాడు. పెద్ద కుమార్తె దీవెనను ఇంటర్ చదివించి.. ఆపై టీచర్ ఉద్యోగానికి కోర్స్ పూర్తి చేయించాడు. రెండో కుమార్తె శాలి కంభంలో ఇంటర్ చదువుతోంది. మూడో కుమార్తె సుసన్న స్వగ్రామంలో పదవ తరగతి చదువుతోంది. ఇలా ముగ్గురు కుమార్తెలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదివించేం దుకు కాయకష్టాన్ని నమ్ముకుని ముందుకు సాగుతున్న ఆ ఇంట ఈ ప్రమాదం పెనువిషాదం నింపింది. కాశయ్య కుటుంబానిదీ ఇదే పరిస్థితి. వయోభారం పెరుగుతున్న కుటుంబ బాధ్యతలు మోస్తూ రోజువారి కులి పనులకు పోతున్న కాశయ్యకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు సెక్షన్ పరిధిలోని టంగుటూరు, అనంత వరం, ఆలకూరపాడు, రాయవారిపాలెం, పసుపుకుదురు, కేసుపాలెం గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 42 మంది అధికారులు 90 మంది సిబ్బందితో 42 బృందాలుగా ఏర్పడి 2,260 సర్వీసులను పరిశీలించారు. వాటిలో అదనంగా విద్యుత్ వినియోగిస్తున్న 161 మందికి రూ.7.79 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.హరిబాబు తెలిపారు. ఈ తనిఖీల్లో సూపరింటెండెంట్ ఇంజనీర్ విజిలెన్స్ ఎం.ఆల్ఫాన్సా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజిలెన్స్ టి.హైమావతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోటా శ్రీకాంత్, పి.రంగారావు, ఏఈలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి-కొండపి

కొండపిలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటు రసవత్తరంగా సాగుతోంది. గురువారం నాడు ఆరు మ్యాచ్‌లు జరిగినట్లు ఎన్ఆర్‌కే యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ముప్పవరం, పోలిరెడ్డిపాలెం మధ్య జరిగిన మ్యాచ్‌లో పోలిరెడ్డిపాలెం గెలుపొందింది. కారుమంచి, చిన్నా లెవెన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కారుమంచి గెలుపొందింది. టంగుటూరు, ముప్పవరం మధ్య జరిగిన మ్యాచ్‌లో టంగుటూరు గెలుపొందగా మిట్టపాలెం, కొండపి అంబేద్కర యూత్‌ఫోర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కొండపి అంబేద్కర్ యూత్‌ఫోర్స్ జట్టు గెలిచింది. రెడ్డిపాలెం, మిట్టపాలెం జట్ల మధ్య మ్యాచ్‌లో రెడ్డిపాలెం గెలుపొందగా నరసరాజుపాలెం, మాబు లెవెన్స్ టీంలకు జరిగిన మ్యాచ్‌లో నరసరాజుపాలెం జట్టు గెలుపొందిందని కమిటీ సభ్యులు తెలిపారు.

IN THE COURT OF THE 22nd JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
I.A. No. 21 of 2025
IN
O.S. No. 2593 of 2020

Between:
M/s. Canara Bank,
S.R. Nagar Branch, Hyderabad
...Petitioner/Plaintiff
And
Sri Harikrishna Tatikonda & another
...Respondents / Defendants

To
Sri Harikrishna Tatikonda
S/o. Sri Malyadri, aged about 34 years, Occ: Student, R/o. H.No. 2-53, Valetivaripalem, Mandal Sameerapalem, Prakasham Dist., Andhra Pradesh-523116.

Please take notice that the Plaintiff filed a suit against you and another for recovery of Rs. 1,65,577-00 and the suit stands posted to 10-2- 2025 for your appearance before the above Court and if you fail to appear in person or through an Advocate on 10-2-2025 at 10.30 a.m. before the above Court you will be set ex-parte and the suit will be decided in your absence.

(By Order of the 22nd Junior Civil Court, City Civil Court, Hyderabad)
G. Ram Reddy,
Advocate
Twin City Market Complex, Room Nos. 6 & 7, IInd Floor, Mozamjahi Market, Hyderabad-1
Cell Nos: 8985 604 546
7981 730 881

ఆంధ్రప్రదేశ్ - దేవదాయ ధర్మాదాయ శాఖ

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము

మిట్టపాలెం గ్రామం, కోవిలంపాడు పోస్టు, సి.యస్.పురం మం., ప్రకాశం జిల్లా.

ఈ ఆక్షన్ కం సీల్డు టెండరు కం- బహిరంగ వేలం పాటల ప్రకటన

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్టు, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో ఈ క్రింది పేర్కొనబడిన ఐటములు **తేది:01-02-2025 నుండి తేది:31-01-2026** వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు లీజు హక్కులను **ఈ ఆక్షన్ కం-సీల్డ్ టెండరు కం- బహిరంగ పాటలు తేది:21-01-2025** మంగళవారం ఉదయం 10.00గం.లకు సదరు దేవస్థానము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి వారిచే పాటలు నిర్వహించబడును. మిగిలిన వేలంపాట షరతులు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో అడిగి తెలుసుకొనవచ్చును లేదా పాట సమయంలో చదివి వినిపించబడును.

వ.నెం.	ఐటము పేరు	డిపాజిట్	రిమార్కులు
1	కొబ్బరికాయలు, పూజద్రవ్యములు అమ్ముకొను హక్కు (అనగా, టెంకాయ, కర్పూరము, కడ్డీలు మాత్రమే)	రూ. 1,00,000/-	ఈ ఆక్షన్ కం సీల్డు టెండరు కం బహిరంగ పాటలు
2	ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు	రూ. 1,00,000/-	
3	వాహన పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు	రూ. 1,00,000/-	సీల్డు టెండరు కం బహిరంగ పాటలు
4	కూల్‌డ్రింక్స్ అమ్ముకొను హక్కు	రూ. 1,00,000/-	
5	కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను హక్కు	రూ. 1,00,000/-	
6	గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకొను లైసెన్స్ హక్కు	రూ. 1,00,000/-	
7	ఫలహారశాల నడుపుకొను హక్కు	రూ. 1,00,000/-	
8	గాజులు అమ్ముకొను హక్కు	రూ. 1,00,000/-	
9	చిల్లర సరుకులు అమ్ముకొను హక్కు	రూ. 1,00,000/-	
10	మిఠాయిలు అమ్ముకొను హక్కు	రూ. 25,000/-	
11	పండ్లు, పూలు అమ్ముకొను హక్కు	రూ. 25,000/-	
12	పడి బియ్యం ప్రోగు చేసుకొను హక్కు	రూ. 25,000/-	
13	క్యాసెట్లు సి.డి.లు అమ్ముకొను హక్కు	రూ. 5,000/-	
14	గోరింటాకు పెట్టుకొను హక్కు	రూ. 5,000/-	
15	భక్తుల పాదరక్షలు భద్రపరుచుకొను హక్కు	రూ. 5,000/-	
16	తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు	రూ. 5,00,000/-	ఈ ఆక్షన్ కం సీల్డు టెండరు కం బహిరంగ పాటలు

ఈ-ఆక్షన్ టెండర్ నోటీసు

తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుగాను ఆన్‌లైన్ టెండర్ల ద్వారా కూడా బిడ్లు కోరడమైనది.

టెండర్ నోటీసు నెం.Nil/2024-25 తేది:16-01-2025, షెడ్యూలు ఆఖరు తేది: **21-01-2025** ఉదయం 10.00గం.

పూర్తి వివరములకు **https://konugolu.ap.gov.in/loginform.do#** నందు చూడగలరు.

శ్రీ స్వామి వారి సేవలో
వ్యవస్థాపక ధర్మకర్త

మిట్టపాలెం
తేది:**16-01-2025**

శ్రీ స్వామివారి సేవలో
కార్యనిర్వహణాధికారి

యువత నాటక రంగంపై ఆసక్తి చూపాలి

- సినీ, టీవీ నటుడు, దర్శకుడు నాయుడు గోపి
- ఆలోశింపజేస్తున్న నాటికలు

ప్రజాశక్తి -యద్దనపూడి

యువత నాటక రంగం పై ఆసక్తి చూపాలని సినీ, టీవీ నటులు, దర్శకులు నాయుడు గోపి తెలిపారు. మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో ఎన్‌టిఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న నాటిక పోటీలు ఆలోశింపజేస్తున్నాయి. గుదే పాండురంగారావు, గుదే తారక రామారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు విశిష్ట అతిథిగా వేదిక ఛైర్మన్, ముత్తవరపు సురేష్, బాబు, ఆత్మీయ అతిథులుగా గుంటూరు కళాపరిషత్ అధ్యక్షుడు పివి. మల్లికార్జునరావు, సన్మాన గ్రహీతగా, సినీ, టీవీ, నటులు, దర్శకులు, నాయుడు గోపి హాజరయ్యారు.తొలుత అతిథులను సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ కళారంగంలో ఎన్‌టిఆర్‌కు ఎవరూ సాటిరారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కళారంగానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని తెలిపారు. గ్రామాలలో పరిషత్తులను పెంపొందించాలని, సందేశాత్మక నాటికలు ప్రదర్శన ఎంతో అవసరమని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి కళాపరిషత్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పాండురంగారావును అభినందించారు. కీర్తిశేషులు కొల్లా వీరవసంతరావు, శివకుమారి కళా ప్రాంగణంలో రెండవ రోజు 3 నాటికలు ప్రదర్శించారు. మైత్రి కళానిలయం, విజయవాడ వారి బ్రహ్మ స్వరూపం నాటికను ప్రదర్శించారు. మంచితనం వికశిస్తున్నప్పుడు అందరూ మంచివాళ్లుగానే కనిపిస్తారు. ఒకసారి అలాంటి ఆహ్లాదకరమైన జీవితాల్లోకి ఊహించని కష్టం వచ్చినప్పుడు ప్రతి నాయకత్వం వహిస్తుంది, అలాంటి సందర్భంలో జడ్జిమెంట్‌లో తలరాత రాసిన త్వం బ్రహ్మత్వం ముఖ్యపాత్ర వహించి విధివిరోధంగా మారిన వేళల్లో మనం నిస్సహాయులుగా మిగిలిపోతున్నప్పుడు సాక్షాత్తు ఆ బ్రహ్మస్వరూపమే ఆవహించి ధర్మాన్ని చెబుతుందనే అనే సందేశంతో సాగిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. యంగ్ థియేటర్, విజయవాడ వారు 27వ మైలురాయి ప్రదర్శించారు. న్యాయవాదులు సమాజానికి కీడు చేసే కేసులు వాదించకుండా ఉండటమే ఉత్తమం అనే ప్రధాన అంశంగా, ఒక న్యాయవాదికి జరిగిన యదార్ధ సంఘటన ఆధారంగా సాగిన నాటికే 27వ మైలురాయి. వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వారు నిశి నాటికను ప్రదర్శించారు. ఓ మనిషి కోరికల మత్తులో ఏమాత్రం ఆలోచన, భయం, లేకుండా అక్రమ సంబంధాలకు పాల్పడినప్పుడు సాగినంత కాలం బాగానే ఉన్నా , బయటపడ్డప్పుడు జరిగే అనర్ధంతో తన జీవితాన్ని తానే నాశనం చేసుకుంటాడు. ఇలాంటి సంఘటన ఆధారంగా సాగిన నిశి నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, పెరవల్లి శ్రీనివాసరావు, పోపూరి శివ సుబ్బారావు, మద్దినేని జయ రామకృష్ణ, నిమ్మల సాంబశివరావు, మండల శ్రీనివాసరావు, ఈశ్వర ప్రసాద్, రావి శ్రీనివాసరావు, పోపూరి హనుమంతరావు పోపూరి సాంబశివరావు, నల్లపునేను రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య, వజ్జా సుబ్బరామయ్య, గుదే శ్రీదేవి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మ స్వరూపంలో నాటికలోని ఓ సన్నివేశం

అండర్-14 క్రికెట్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల

అబ్దుల్ సాద్ ఉనైస్

బాపట్ల పట్టణానికి చెందిన అబ్దుల్ సాద్ ఉనైస్ అండర్ -14 క్రికెట్ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునాథ్ గురువారం తెలిపారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 18 వరకూ పాండిచ్చేరిలో రాష్ట్రస్థాయి అండర్ -14 క్రికెట్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున అబ్దుల్‌సాద్‌ఉనైస్ ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అబ్దుల్ సాద్‌ఉ నైస్‌బాపట్ల లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నట్లు ఆయన తెలిపారు. గత నెలలో నిర్వహించిన అండర్ -14 జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి ఫాస్ట్ బౌలర్‌గా రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కృష్ణ, చిత్తూరు, నెల్లూరు, విజయనగరం, శ్రీకాకుళం, అనంతపూర్, విశాఖపట్నం జిల్లాల్లో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో పాల్గొని ఆంధ్ర అండర్ -14 క్రికెట్ టీం తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విజయనగరంలో నిర్వహించిన జోనల్ పోటీల్లో ప్రతిభ చూపి 17 మందితో కూడిన ఆంధ్ర అండర్ -14 క్రికెట్ టీం కు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అబ్దుల్ సాద్ ఉనైస్, కోచ్ అమీర్‌ను బాపట్ల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రామ్మోహన్, స్టాన్లీ విమల్ కుమార్ ,రవికుమార్ తదితరులు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : సిఐ

ప్రజాశక్తి -అద్దంకి

మాట్లాడుతున్న సిఐ

అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు తెలిపారు. అద్దంకి సిఐగా సుబ్బరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణ ధ్యేయంగా సిబ్బందితో కలిసి పని చేస్తామని తెలిపారు. రాత్రివేళ బీట్లు ఏర్పాటు చేసి చోరీలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంబడి తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్కుకు అంతరాయం లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు.

విరాళం అందజేస్తున్న జాన్ సాహెబ్

విరాళం అందజేత

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడలో నిర్మిస్తున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి సీనియర్ కళాకారుడు నందవరపు జాన్ సాహెబ్ రూ.2 వేల విరాళాన్ని అందజేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనీల్ కుమార్‌కు గురువారం ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాన్ సాహెబ్ మాట్లాడుతూ తాను కళాకారుడిగా ఎదగటానికి ప్రజానాట్యమండలి ఎంతగానో సహకరించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చే విధంగా ప్రజానాట్యమండలిలో తాను పనిచేసినట్లు తెలిపారు. అనేక మంది కళాకారులను తాను తయారు చేసినట్లు తెలిపారు. ప్రజానాట్యమండలి అభివృద్ధి చెందితే కళారూపాల ద్వారా ప్రజలకు సమస్యలను వివరించవచ్చని తెలిపారు. రాష్ట్ర కార్యాలయ నిర్మాణంలో తాను ఒకడిగా నిలవాలన్నదే తన కోరికని తెలిపారు. పేదరికంలో ఉండి కూడా రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి ఓ కళాకారుడిగా విరాళం అందజేసిన జాన్ సాహెబ్‌ను అనీల్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సీనియర్ నాయకులు రాయని వినోద్ బాబు అభినందించారు.

నివాళులర్పిస్తున్న సర్పంచి, నాయకులు

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

రత్నాకరరావు (ఫైల్)

భట్టిప్రోలు మండలం అద్దేపల్లి రెవెన్యూ పరిధిలోని అయ్యంవరం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న తాడేటి రత్నాకరరావు (48) గుండెపోటుతో గురువారం మతి చెందాడు. మతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కొల్లూరు మండలం చింతలంక గ్రామానికి చెందిన రత్నాకరరావు గతంలో విఆర్‌ఎగా పనిచేస్తూ విఆర్‌ఒగా ఉద్యోగోన్నతి పొందాడు. గత నాలుగేళ్ల నుంచి మైలవరం గ్రామంలో విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నాడు. రత్నాకరరావు పనిభారంతో మానసిక ఒత్తిడికి గురికావడంతో రెండు నెలల క్రితం గుండెపోటు వచ్చింది. వైద్య శాలలో చికిత్స పొంది కోలుకున్నాడు. గతంలోనూ అనాం ోగ్యానికి గురై ఇబ్బందులు పడిన దష్ట్యా అధికారులు రత్నాకర్‌పై పనిభారాన్ని తగ్గించారు. ఈ క్రమంలో రత్నాకర్‌కు బుధవారం రాత్రి గుండెపోటు వచ్చింది. దీంతో బంధువులు హుటాహుటిన మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామమైన చింతలంకకు తరలించారు. తహశీల్దారు మేకా శ్రీనివాసరావు, విఆర్‌ఒలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది రత్నాకరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్టిఖర్చుల నిమిత్తం విఆర్‌ఒలు, కార్యాలయ సిబ్బంది వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేశారు. ఐలవరం గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, కార్యదర్శి కోటేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,నాయకులు, రత్నాకరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

క్రికెట్ విజేత ఈదర అంకమ్మతల్లి జట్టు

ప్రజాశక్తి- ముండ్లమూరు

బహుమతులు అందజేస్తున్న నాయకులు

సంక్రాంతి పండుగ సంద ర్భంగా మండల పరిధిలోని పూరిమెట్ల గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్స్‌లో ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన ఈదర అంకమ్మ తల్లి జట్టు విజయం సాధించింది. గుంటూరు జిల్లా తెల్లబాడు గ్రామానికి చెందిన తెల్లవాడు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు మొదటి బహుమతిగా రూ.25,116 ఏపీ రాష్ట్ర రైతు మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ద్వితీయ బహుమతిగా రూ.15,116 ఎంపిటిసి చింతలపల్లి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిపి మస్తాన్ రావు, ఎంపిటిసి చింతలపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు ఎన్.నారాయణ, పూరిమెట్ల గ్రామ టిడిపి నాయకులు, యువకులు, గ్రామస్తులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

కళ్లముందే అన్న గుండె పోటుతో చనిపోవటంతో ఆ మరణ వార్త విని అదే హాస్పిటల్‌లో నిముషాల వ్యవధిలో తమ్ముడు హఠాన్మ రణం చెందిన హృదయ విదారక ఘటన స్థానిక 14వ వార్డు గొల్లపాలెంలో బుధవారం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అన్న గంగాధర్, తమ్ముడు గోపి మృతి చెందిన విషయం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య గొల్లపాలెం లోని మృతుల స్వగృహానికి గురువారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదమ్ములు నిమిషాల వ్యవధిలో మృతి చెందడంతో ఎంతో బాధాకరమని తెలిపారు. ఇలాంటి ఘటన పగవారికి ఇంట కూడా జరగకూడదన్నారు. మానవత్వం మంట కలిసిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటి అన్నదమ్ములు కలిసి మెలిసి ఉండటం ఎంతో అరుదు అని తెలిపారు. అలాంటి వారు మన మధ్య లేకపోవడం దుర దృష్టకరమన్నారు. ఇదివరకే భర్తను కోల్పోవడం, ఇప్పుడు ఇద్దరు కొడుకులను ఒకేసారి మృతి చెందటంతో ఆ తల్లి బాధ వర్ణాతీతమని తెలిపారు. మృతుల కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ధైర్యంగా ఉండాలని బాధితులను ఓదార్చారు. బాధితులను పరామర్శించిన వారిలో టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

పచ్చదనం పెంచేందుకు కృషి

రూ.3.5 కోట్లతో సామాజిక వనాల అభివృద్ధి

30 లక్షల మొక్కలు పంపిణీకి ప్రణాళికలు

డీఎఫ్‌వో రాజశేఖర్ రావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పచ్చదనం నింపే దిశగా చెట్ల పెంపకానికి ప్రణాళికలు రూపొందించినట్లు సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఒ శ్రీ రాజశేఖర్ రావు పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ చెట్ల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించి, ప్రజలందరినీ భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 30 లక్షల మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొత్తపట్నం, టపా చెట్టు, బల్లిపల్లి, హాజీపురం, కలుజువ్వలపాడు, మురారిపల్లి, తోకపల్లి వంటి 9 నర్సరీలలో ఈ మొక్కల పెంపకం చేపట్టామన్నారు. రూ.3.5 కోట్లతో పెంచుతున్న ఈ మొక్కలు వర్షాకాలం నాటికి జిల్లాలో ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటికీ నాలుగు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు. 40 నుంచి 50 వంగడాలు మొక్కలు పెంచుతున్నామన్నారు. వీటిలో జామ, సీతాఫలం, నేరేడు, అల్లనేరేడు, నిమ్మ వంటి పండ్ల మొక్కలు, చింత, వేప తెల్ల తురాయి వంటి నీడనిచ్చేవి ఉన్నాయన్నారు. మునగ, కరివేపాకు వంటి పెరటి మొక్కలు కూడా పంపిణీ చేస్తామన్నారు. తొమ్మిది నర్సరీల పరిధిలోని ప్రాంతాల ప్రజలందరికీ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు.

డీఎఫ్‌వో రాజశేఖర్ రావు

కాంపా పథకం ద్వారా సామాజిక వనాలు

కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న కాంపా పథకం, 09 మిక్స్ ప్లాంటేషన్ పథకం ద్వారా సామాజిక వనాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో 3.5 లక్షల మొక్కల పెంపకం చేపట్టినట్లు వివరించారు. జిల్లాలో కొత్తపట్నం, హాజీపురం, బల్లిపల్లి, కలుజువ్వలపాడు వంటి నాలుగు నర్సరీలలో సామాజిక వనాలకు ఉపకరించే మొక్కలుగా పేర్కొన్నారు. వీటిలో ప్రధానంగా తెల్లమద్ది, నల్లమద్ది, ఏగిశ, రోజ్ వుడ్, ఎర్రచందనం, పచ్చ తురాయి, ఎర్ర తురాయి వంటి నీడనిచ్చే మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు. రహదారులు, కాలువలు, చెరువు కట్టలు, టౌన్‌షిప్స్, కాలనీలలో పెంచేందుకు ఈ మొక్కలు ఉపకరిస్తాయని అన్నారు . ఈ మొక్కలన్నిటినీ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలకు విక్రయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం కాపాడటంతో పాటు, అంతరించిపోతున్న పశుపక్ష్యాదులకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. పచ్చదనం ఉట్టిపడేలా జిల్లా నలుమూలలా హరితహారం నింపడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-టంగుటూరు

టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సేవా సమితి కన్వీనర్ తిరుమల రాధా కృష్ణ తెలిపారు. 17వ తేదీ శుక్రవారం ఉదయం స్థానిక మసీదు దగ్గర చిన్నారులకు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. 18వ తేదీ శనివారం ఉదయం మహిళలకు ముగ్గుల పోటీలు, సాయంత్రం ఎన్టీఆర్ వర్ధంతి సభ జరుగుతుందన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం అనంతరం గొప్ప సినీ పాట కచేరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని సేవా సమితి కన్వీనర్ రావూరి తిరుమల రాధా కృష్ణ తెలిపారు. టంగుటూరులోని నందమూరి అభిమానులు, టీడీపీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1996-98 ఇంటర్మీడియెట్ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందడిగా జరిగింది. 27 ఏళ్ల క్రితం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ చదివిన విద్యార్థులు గురువారం కళాశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు వారి గతస్మృతులు తోటి వారితో పంచుకున్నారు. ప్రస్తుతం కొండపితో పాటు, జిల్లా, రాష్ట్రం, దేశంలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరడంతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. రాబోయే రోజులో మిత్ర బృందం మళ్లీ సమావేశం అయినప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయాలపై వారు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలు పదిలపర్చుకునేందుకు ఫోటోలు దిగారు. అందరూ సంక్రాంతి నేపథ్యంలో గ్రామాలకు చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్‌లో అందరూ ఆనందంగా గడిపారు.

మంత్రి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం శానంపూడిలో గురువారం నాడు వైసీపీని వీడి 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అబివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్ర బాబుకు మద్దతుగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కూటమి పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతోందన్నారు. 1 కోటికి పైగా సభ్యత నమోదుతో టీడీపీ రికార్డు సష్టించిందని తెలిపారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపి సొంతం అన్నారు. టీడీపీలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కార్యకర్తల సంక్షేమ సారధి లోకేష్ అండగా నిలుస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. జగన్‌ని వైసీపీ కార్యకర్తలే నమ్మడం లేదన్నారు. వైసిపి మళ్లీ అధికారంలోకి రావడం పగటి కలే అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీలోకి వచ్చిన వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పులివర్తి బసవయ్య ఉన్నారు.

విద్య, వైద్య రంగాలు వ్యాపారమయం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

విద్య, వైద్య రంగాలు వ్యాపారమయం అయ్యాయని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని ఎనికపాడు గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాన్య ప్రజలు ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకునే పరిస్థితి లేదన్నారు. వైద్యం చాలా ఖరీదై పోయిందన్నారు. విద్య, వైద్య రంగాలు మొత్తం ప్రైవేటు పరమయ్యాయని ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. సంక్రాంతి సందర్భంగా కుల, మత ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. మన పిల్లల్లో 90 శాతం మంది ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో లక్షలాది రూపాయలు వారికోసం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. పాలక వర్గాలు ప్రభుత్వ విద్యకు నిధులు కేటాయించి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎన్‌వి నరసింహం, ఐద్వా నాయకులు ఎస్‌కె నాగూర్‌బీ, బంకా పద్మ, అబ్బూరి బసవమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈదర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సంక్రాంతి సందర్భంగా మండలంలోని నిడమానూరులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. గెలుపు, ఓటములను సమానంతో తీసుకోవాలని సూచించారు. ఐదు రోజులు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 12 టీమ్‌లు పాల్గొన్నాయి. మొదటి బహుమతిగా నిడమానూరు క్రిస్టియన్ కాలనీకి చెందిన ఎన్‌త్రిబుల్‌సీ టీమ్ 2025 ఛాంపియన్‌గా నిలిచి మొదటి బహుమతిని గెలుపొందారు. ద్వితీయ బహుమతిని త్రినేత్ర లెవన్స్ కైవసం చేసుకుంది. తృతీయ బహుమతిని అరవింద్ డీసీసీ దక్కించుకోగా, నాలుగో బహుమతిని సన్‌రైజర్స్ కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు ఏవైసీసీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఊదరగుడి స్టాలిన్ బాబు, కనపర్తి శ్రీనివాసరావు, వెల్లంపల్లి వెంకటేశ్వర్లు, పైడి రామాంజనేయులు, గంటా నాగరాజు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు అమర్, చిరు కుమార్, ఆకాష్, తేజ, అవేంద్ర, రవేంద్ర, మహేష్, గురుస్వామి, రవివర్మ, నాని, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందచేస్తున్న నిర్వాహకులు

రికార్డులు తనిఖీ చేస్తున్న సిఐ సోమశేఖర్

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

కొండపి సిఐ సోమశేఖర్

ప్రజాశక్తి-కొండపి

కొండపి పట్టణంలో ఉదయం, సాయంత్రం వేళలలో ట్రాపిక్ ఎక్కువగా ఉంటుందని కొండపి పోలీసు స్టేషన్ సిబ్బంది ట్రాపిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్ పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం జనరల్ విజిట్‌లో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్‌ను సిఐ సందర్శించారు. సిబ్బంది పనితీరును, స్టేషన్లో రికార్డ్సును, సీడీ ఫైల్స్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు ఒక అధికారి నియమించడం జరిగిందన్నారు. వారు గ్రామాల్లో అనునిత్యం పర్యటిస్తూ సమాచారాన్ని సేకరించి ఎస్ఐకి తెలియపరచాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

మాజీ సర్పంచ్ రమణయ్య మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని చినమన గుండం పంచాయతీ సర్పంచ్, సీనియర్ నాయకులు కొల్లా రమణయ్య (90) అనారోగ్యం తో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఆయన ఇటీవల అనారోగ్యానికి గురై ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్నారు.

కొల్లా రమణయ్య (90)

మృతుడు రమణయ్య చినమనగుండం పంచాయతీ సర్పంచ్‌గా రెండు దఫాలుగా పదవి చేపట్టి పలువురి మన్ననలు పొందారు. ఆయనకు భార్య సుబ్బమ్మ, ముగ్గురు కుమారులు, మనవళ్లు, మనవరాళ్ళు ఉన్నారు. రమణయ్య కుమారుడు కొల్లా కోటేశ్వరరావు కూడా చినమనగుండం సర్పంచ్‌గా పదవి చేపట్టారు. రమణయ్య మాజీ శాసనసభ్యులు కందుల నాగార్జునరెడ్డి అనుచరుడుగా ఉన్నారు. ఆయన అంత్యక్రి యలు శుక్రవారం నిర్వహించనున్నట్లు సమాచారం.

రామలింగయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కందుల

రామలింగయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

టిడిపి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడిన వ్యక్తి, మాజీ ఏఎంసీ చైర్మన్, చినమనగుండం మాజీ సర్పంచ్ చప్పిడి రామలింగయ్య అని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చిమన గుండం గ్రామంలోని ఆయన స్వగృహంలో గురువారం జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. రామలింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామలింగన్న నిజాయితీ, నిబద్ధత కలిగిన వ్యక్తి అన్నారు. చినమనగుండం సర్పంచిగా, చినారి కట్ల సింగిల్ విండో అధ్యక్షులుగా, పొదిలి మాజీ ఎఎంసీ చైర్మన్‌గా పలుపదవులు చేపట్టి పలువురి మన్ననలు పొందా రని గుర్తు చేశారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. రామలింగన్న కుటుంబ సభ్యులను పలకరించి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ ఎం బాబురావు, మాజీ కన్వీన ర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెలుగొండ ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి కాటూరి పెదబాబు, గొట్లగట్టు సర్పంచ్ సుఖదేవ్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు యోధుబాటి వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ ఈర్ల బాలవెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కొల్లా కోటేశ్వరరావు, జి శ్రీనివాసులు, చెన్నకేశవులు పాల్గొని నివాళులర్పించారు.

భైరవకోన పూజలు చేస్తున్న భక్తులు

భైరవకోనలో భక్తుల పూజలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో గురువారం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో భైరవకోన సందర్శించారు. జలపాతాన్ని వీక్షించి త్రిముక దుర్గాఅమ్మవారిని, కాలభైరవస్వామిని, శివలింగాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో గురుసదన్ ట్రస్ట్ నిర్వాహకులు సీతారామాంజనేయ ప్రసాద్, ఆలయ ఇఒ వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ళ శ్యాంసుందర్‌రాజు, భైరవకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ముప్పాల వెంకటనరసరాజు, జొన్నలగడ్డ మస్తానయ్య, విక్రం రాజు ఉన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి

శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-సిఎస్ పురం

సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దగోగులపల్లి గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

గ్రామాల్లో అంతర్గత రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో టిడిపి పామూరు నాయకులు యారవ శ్రీనివాసులు, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కంచర్ల సత్యం, పునుగుపాటి వెంకటేశ్వర్లు, మిరియం మల్లికార్జున, గల్లా చెన్నయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, నాగేల్ల నారాయణ, ఎనమందల రవిచంద్ర పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారి ప్రసాదరావు

ప్రజాశక్తి - తాళ్ళూరు

మండలంలోని బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ అధికారి బి ప్రసాద రావు ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 300 ఎకరాలకుపైగా మిరప సాగు చేశారని, అందులో ఎక్కువగా తేజ్ రకం సాగులో ఉందన్నారు. ప్రస్తుతం మిరప కోతలు ప్రారంభమైనందున రైతులు మెళుకువలు పాటించినట్లయితే నాణ్యమైన ఉత్పత్తులు అమ్ముకొనేందుకు వీలుగా ఉంటుందన్నారు. విఎఎలు అజ్మల్, సుష్మసుల్తానా, కె రామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దర్శి : మండలంలో తూర్పువెంకటాపురం, లంకోజనపల్లి రైతుసేవా కేంద్రాల పరిధిలోని గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి వి బాలకృష్ణనాయక్ మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయశాఖ అవలంబిస్తున్న పథకాలు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని పంటలపై ఆశించు చీడపీడలు, తెగుళ్ల గురించి క్షేత్ర సందర్శన ద్వారా తెలిపారు. పంట నమోదు ద్వారా పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. తద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లో పంట నష్టం వాటిలినప్పుడు, పంటలకు ఇన్సూరెన్స్ వర్తించాలన్న, పంటలను మార్కెట్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్న పంట నమోదు అవసరమని సూచించారు. రబీ పంట కాలంలో పొగకు పంటకు ప్రత్యమ్నాయంగా శనగ ఇతర పంటలు సాగుచేయాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లు రైతులు వినియోగించుకోవాలన్నారు. పంట మార్పిడి పద్ధతి, పప్పు దినుసు పంటలైన కంది, మినుము, పెసర సాగు చేయటం వలన నేలకు బలం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో విఎఎలు అప్పల సుధాకరరావు, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సిఎస్ పురం : ప్రధాన పొలంలో వరి నారు నాటేముందు నారు కొసలు తుంచి నాటడం వలన కాండం తొలిచే పురుగును సమర్ధవంతంగా నివారించవచ్చని వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు, అరివేముల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగు చేసిన వరి, ఉలవ, జొన్న, కంది పంటలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులును గమనించినట్లు తెలిపారు. అనంతరం గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వరి పంటలో చేపట్టవలసిన సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు వివరించారు. రైతులు రసాయనిక ఎరువులతో పాటు జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒ పావళి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

రైతులకు సలహాలు ఇస్తున్న దర్శి ఎఒ బాలకృష్ణ నాయక్

రైతులతో మాట్లాడుతున్న సిఎస్‌పురం ఎఓ సంపత్‌కుమార్

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

స్థానికి ఎనిమిట్ట వీధిలో ఐద్వ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఊసా రాజ్యలక్ష్మి, బండారు పెద్దన్న, పి నరసింహులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఊస రాజ్యలక్ష్మి

వివాహా రిసెప్షన్‌లో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండలంలోని వెంగనగుంట గ్రామంలో టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వాకా సత్యనారాయణ కుమారుడు అవినాష్, రాదా వివాహ రిసెప్షన్‌లో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు రిటైర్డ్ ఐఎఎస్ పిడుగు బాబురావు, టిడిపి నాయకులు పి రవికుమార్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు తదితరులు ఆశీర్వదించారు.

వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేస్తున్న అధికారులు

పెన్షన్ల పరిశీలన

ప్రజాశక్తి-దర్శి

మండలంలో వికలాంగులకు వస్తున్న రూ.15వేల పెన్షన్‌లలో నిర్ధారణ కోసం చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బ్లెస్సి ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం 17 ఉండగా గురువారం 12మందిని వెరిఫికేషన్ చేసినట్లు డాక్టర్ బ్లెస్సి తెలిపారు. ఇండ్ల వద్దకు వెళ్లి వెరిఫికేషన్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు హనీల, విజయ్, చంద్ర, ఎంపిడిఓ కృష్ణమూర్తి, దర్శి కమిషనర్ వై మహేష్‌లు ఉన్నారు.

దర్శి, పొదిలి రోడ్‌లో ముసి బ్రిడ్జిపై పడిన గుంటలు దృశ్యం

ముసి బ్రిడ్జిపై పడిన గుంతలు

ప్రజాశక్తి-దర్శి

దర్శి, పొదిలి రోడ్డులోని ముసి బ్రిడ్జిపై అక్కడక్కడ గుంటలు పడటంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా గుంటలు మరమ్మత్తులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. అయితే దర్శి నుండి పొదిలి రోడ్డులోని ముసి బ్రిడ్జిపై మాత్రం ఆర్అండ్‌బి అధికారులు పనులు చేపట్టలేదు. దీనితో కొంతకాలంగా వాహన చోదకులు ప్రధానంగా మోటార్ సైకిల్‌పై రాత్రిపూట రావాలంటే గుంటలో ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు ఈ గుంటలకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు. దీనిపై స్థానిక రోడ్లు భవనాలు శాఖ డివిజన్ ఇంజనీరు గోపికృష్ణను వివరణ కోరగా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని, ఆ బ్రిడ్జి మార్కాపురం పరిధిలోకి వస్తుందని, ప్రస్తుతం పొదిలి నుండి మార్కాపురం, ఒంగోలు రోడ్డు కాంట్రాక్టర్ మరమ్మత్తులు చేస్తున్నారని, వారం రోజుల్లో గుంటలకు మరమ్మత్తులు చేస్తామన్నారు.

ముసి బ్రిడ్జిపై పడిన గుంటలు

భూముల పరిరక్షణకు రీసర్వే : తహశీల్దారు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పూడి గ్రామంలో భూముల రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఈనెల 20 నుంచి భూసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివాదాలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఉప్పూడి ఎంపిటిసి అల్లంశెట్టి సతీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన రీ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామంలో ప్రతి రైతుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు ప్రైవేటు వ్యక్తుల భూములపై ఉన్న వివాదాలను సత్వరం పరిష్కరించే దిశగా ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఉప్పూడి - రేపల్లె జిల్లా పరిషత్ రోడ్డు, శ్మశాన వాటికలు, ఎండోమెంట్ చెరువు, కాలువలు, డొంకలు, ప్రభుత్వ స్థలాలను రీ సర్వే చేస్తారని తెలిపారు. భూ యజమానులు తమ భూమి డ్యాక్యుమెంట్స్ జిరాక్స్ కాపీలను శుక్రవారం నుంచి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు. డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను ఇవ్వని వారి భూమిని సర్వే చేయకుండా హోల్డ్ పెడతారన్నారు. రీ సర్వేను ఉప్పూడి పంచాయతీ ప్రజలు ఉపయోగించు కోవాలని సతీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

వేమూరు : భూముల రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు సుశీల తెలిపారు. రీసర్వేపై అవగాహన కల్పిస్తు మండల పరిధిలోని వరాహపురం గ్రామంలో భూ ముల రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. భూముల రీసర్వేపై అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుశీల మాట్లాడుతూ రైతులు రీసర్వే పట్ల అవగాహన కలిగి తమ భూములను కొలిచే సమయంలో దగ్గరుండి సరి చూసుకోవాలన్నారు. రైతులు భూ సర్వే సమయంలో అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

భట్టిప్రోలు : భూముల రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు మేక శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని సూరేపల్లి గ్రామంలో రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాసరావు మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మండలంలోనే మొదటిగా సూరేపల్లి గ్రామంలో రీసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. రీసర్వేపై రైతులందరూ అవగాహన కలిగి సర్వే సిబ్బందికి సహకరించి భూములు సర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ రవి, రెవెన్యూ సిబ్బంది గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదిశేషు

నేడు వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-బాపట్ల

వికలాంగుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం అభినందనీయమని జనసేన పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గోగన ఆదిశేషు తెలిపారు. గురువారం ఆదిశేషు విలేకర్లతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రత్యేక చొరవ తీసుకొని వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలన్నారు. తమ సమస్యలను గ్రీవెన్స్‌లో వినతి పత్రాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కంది వెంకటరెడ్డి ,మౌలాలి, వీర్రాజు, గంటా నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కో ఆప్షన్ మెంబర్‌గా తొలగింపు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు మండల కోఆప్షన్ మెంబర్ ఫిరోజ్ (సలీం) గత మూడు సమావేశాలకు గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిరోజ్‌ను మండల కోఆప్షన్ మెంబర్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటరమణ తెలిపారు. పాలకవర్గ సభ్యులలో ఏ ఒక్కరైనా ఏకంగా మూడుసమావేశాలకు హాజరు కాకపోతే వారిని పదవి నుంచి తొలగించేందుకు అవకాశం ఉన్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఫిరోజ్ వరుసగా మూడు సమావేశాలకు హాజరు కావపోవడంతో ఆయన్ని పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి (స్పీకింగ్ ఆర్డర్) ఆదేశాలు వచ్చినట్లు ఎంపిడిఒ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

రూ.5వేల ఆర్థికసాయం

ప్రజాశక్తి-అవృతలూరు : మండల పరిధిలోని మూల్పూర్ గ్రామానికి చెందిన కట్టా ఏడుకొండలు (33) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు మతుడి మట్టిఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. మతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ కీర్తనకు అవార్డు అందజేస్తున్న ప్రభాకర్

ప్రేమ కీర్తనకు అవార్డు

ప్రజాశక్తి-కొల్లూరు: కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల ఉన్నత పాఠశాలలో 2023- 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన కొలకలూరి ప్రేమ కీర్తన పబ్లిక్ పరీక్షల్లో 588 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అందులో మాజీ డిజిపి బయ్యవరపు ప్రసాద్‌రావు అవార్డు, ప్రశంసా పత్రాన్ని గురువారం అందజేశారు. ఆళ్ళమూడి ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కీర్తనను ఈ అవార్డుకు అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ (యాక్ట్) కమిటీ ఎంపిక చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకర్ తెలిపారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని ఆరికట్లవారిపాలెం, రేణింగవరం గ్రామాల్లో రైతులు సాగు చేసిన శనగ, మొక్కజొన్న, మిర్చి, పంటలను ఎఒ సుబ్బారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. దాని నివారణకు ఈమోతిన్ బెంజోయేట్ 5ఎస్‌జి 4 గ్రాములు పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. లేదంటే క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌సి మూడు మిల్లీ లీటర్లు 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేయటం వల్ల ఎరువులు,పురుగు మందులపై పెట్టే అధిక ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. పచ్చి రొట్ట పంటలైన జీలుగ,జనుము, పిల్లి పెసర సాగు చేసి, పూత దశకు వచ్చినప్పుడు భూమిలో కలియదండటం వలన భూమిలో కార్బన్ శాతం పెరుగుతుందన్నారు. తద్వారా నేల ఆరోగ్యకరంగా ఉండి, పంటలు దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రబీ సీజన్‌లో పంటల సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారులు ఎం. అలెగ్జాండర్, కె. శివాని, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో వరిపైరును పరిశీలిస్తున్న ఎఒ

అద్దంకి : వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు తగు చర్యలు చేపట్టాలని ఎఒ కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. మండలంలోని వెంపరాల మరియు చక్రాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రబీసీజన్‌లో సాగు చేసిన వరిపైరులో కాండం తొలుచు పురుగును గమనించినట్లు తెలిపారు. దాని నివారణ కోసం కార్బోప్యురాన్ 3జి గుళికలు ఎకరాకు 5 కేజీలు లేదా క్లోరానిట్రిపోల్ ఎకరాకు 4 కేజీలు పిచికారీ చేయాలన్నారు. చిరుపొట్ట దశలో పురుగు ఆశించినప్పుడు తెల్ల కంకులు వస్తాయని తెలిపారు. ఫలితంగా నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, సయింపు సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

మేదరమెట్ల : కొరిశపాడు మండలం పి. గుడిపాడు, కొరిశపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు కె. ధనరాజ్ మాట్లాడుతూ రబీసీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. శనగ మంచు ,చలి వల్ల శనగ పంటకు ఆకుపచ్చ, కుంకుమ తెగులు ఆశిస్తున్నట్లు తెలిపారు. వాటి నివారణకు సేఫ్ మందు ఎకరాకు అర లీటరు చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఒ పి. శ్రీనివాసరావు ,ఎహెచ్ఒ మేరీ, బీబీ జాన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో మాట్లాడుతున్న సహాయ వ్యవసాయ సంచాలకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య

సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య అన్నారు. ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలు, ఇళ్ల స్థలాలపై వచ్చిన అర్జీలకు సంబంధించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సర్వీసులను ప్రజలకు సకాలంలో అందించాలన్నారు. ఇలాంటి సమస్యలు వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ నిబంధనలో పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దారు గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్

క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవమురళీకష్ణ ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్ఆర్ఎంఎం హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు క్రికెట్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రధాన సభలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాల నుంచి సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి యువతను ఐక్యం చేయడం మంచి కార్యక్రమం తెలిపారు. మండవ మురళీకష్ణ మాట్లాడుతూ క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పోటీలు చిక్కాల కిరణ్‌కుమార్ బండి మహేంద్ర ఆధ్వర్యంలో జరిగాయి. క్రికెట్ పోటీలలో సీనియర్స్ 24 జట్లు జూనియర్స్ 8 జట్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, ట్రస్టు గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు సింగరాజు రాంబాబు అసిస్టు డిప్యూటీ డైరెక్టర్ వడ్డెంపూడి సుజాతరావు, సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, వేదవతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిని కమ్మేసిన పొగ మంచు

మంచులో దూసుకొస్తున్న రైలు

మంచు దుప్పట్లో..

- చీరాలలో పడిపోయిన ఉష్ణోగ్రతలు
- తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-చీరాల

శీతాకాలం కావడంతో కురుస్తున్న మంచు ప్రభావంతో చీరాల పట్టణాన్ని ఒక్కసారిగా మంచు దుప్పటి కప్పేసింది. గత కొంతకాలం నుంచి మంచు కురుస్తున్నప్పటికీ గురువారం వేకువజాము నుండి మంచు అధికంగా కురవటంతో వాహనదారులు, నిత్యం పనులకు వెళ్లే ప్రజలు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై నలుదిక్కులా దట్టంగా మంచు వ్యాపించడంతో వాహన దారులందరూ వేగాన్ని తగ్గించుకొని లైట్ల సాయంతో ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి. వాడరేవు సముద్ర తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులు మాత్రం తీర ప్రాంతాన్ని మంచులో వీక్షిస్తూ.. ఆనందిస్తున్నారు. దట్టంగా కురుస్తున్న మంచుతో చీరాల ప్రాంతం అంతా ఊటీని తలపించటంతో మంచులోనే పర్యాటకులు సముద్రంలో మునిగి కేరింతలు కొడుతూ ఆనందించారు.

అన్నా క్యాంటీన్‌లో కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని కర్నూలు రోడ్డు పవర్ ఆఫీస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ని నగరపాలక సంస్థ కమిషనర్ కే వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని నాలుగు అన్న క్యాంటీన్లకు నలుగురు నోడల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు వారికి కేటాయించిన అన్న క్యాంటీన్ కి వెళ్లి అక్కడ అందించే ఆహారం నాణ్యతను పరిశీలిస్తారని చెప్పారు. కమిషనర్ గురువారం వేకువజామున నగరంలోని ఒకటి, నాలుగు పారిశుధ్య డివిజన్ల పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.

క్యాంటీన్‌లో పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ధాన్యం కొనుగోళ్లు అంతంత మాత్రమే..

- ప్రచారం బారెడు..చేసేది జానెడు..
- ప్రభుత్వం కొనకపోవడంతో అరకొర ధరలకు అమ్ముతున్న రైతులు
- అద్దంకి నియోజకవర్గంలో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-పంగులూరు.

రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని ఒక వైపు పాలకులు విపరీతంగా ప్రచారం చేస్తున్నా.. అవి ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవటం లేదు. కొనుగోలు కేంద్రాలు పెట్టినట్టే పెట్టి, నామమాత్రపు కొనుగోలు కూడా చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారకులకు అరకొర ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చేసరికి బయట మార్కెట్లో ధరలు లేక, ప్రభుత్వం కొనుగోలు చేయక రైతులు దిగాలు పడుతున్నారు. అద్దంకి అసెంబ్లీ నియోజవర్గంలోని ధాన్యం రైతుల దీనస్థితి ఇదీ.

ఈ నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్లో అద్దంకి మండలంలో 2 వేల ఎకరాల్లో, పంగులూరు మండలంలో 600 ఎకరాల్లో, సంతమాగులూరు మండలంలో 1634 ఎకరాల్లో, బల్లికురవ మండలంలో 2564 ఎకరాల్లో, మొత్తం 6798 ఎకరాల్లో ఈ సంవత్సరం వరి పంటను సాగు చేశారు. దీనికి సంబంధించి ఎకరాకు సగటున 35 బస్తాలు చొప్పున నియోజవర్గంలో 2,37,930 బస్తాలు ధాన్యం పండింది. అంటే 20,398 టన్నుల వరి ధాన్యం దిగుబడి అయింది. ఇందులో అద్దంకి మండలంలో 100 టన్నులు, బల్లికురవ మండలంలో 45 టన్నులు మాత్రమే రైతుల దగ్గర నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికి కొనుగోలు చేసింది. ఇంకా కొనుగోలు చేస్తుందన్న నమ్మకం కూడా లేదు. ప్రభుత్వం తేమశాతం 17 ఉంటేనే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని, అక్కడనుండి పెరిగే ఒక్కొక్క శాతానికి ఒక్కొక్క కేజీ అదనంగా ధాన్యం తీసుకుంటామని చెబుతుంది. రైతులు ధాన్యాన్ని వారం రోజుల పాటు ఆరుబయట ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్తే అక్కడ తేమ శాతం కరెక్ట్‌గా ఉన్నప్పటికీ బియ్యం ఈల్డింగ్ సరిగా రావట్లేదు అనే నెపంతో కొనుగోళ్లు మందగొండిగా చేస్తున్నారు. బియ్యం శాతం 101 ఉండాల్సి ఉండగా 97, 98 శాతాలు మాత్రమే వస్తున్నాయని అందువల్ల కొనలేమని మిల్లర్లు చెబుతున్నారు. ఈ నెపంతో ఇటీవల రెండు ట్రాక్టర్ల ధాన్యాన్ని వెనక్కు పంపినట్లు తెలుస్తోంది. దీంతో దిక్కు లేక రైతులు తక్కువ ధర అయినా ప్రైవేట్ వ్యాపారులకే అమ్మేందుకు సిద్ధపడుతున్నారు. పంగులూరు మండలం, రామకూరు ధాన్యం కొనేందుకు కొనుగోలు కేంద్రాన్ని కొండమంజులూరు సొసైటీ ద్వారా ఏర్పాటు చేస్తామని 20 రోజులుగా చెబుతున్న అధికారులు రకరకాల సాకులు చెప్పి, చివరకు మేదరమెట్లలోని వెంకట సాయి రైస్ మిల్లు కు తీసుకెళ్లాలని, అక్కడ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. అయినా ఇంతవరకు ఈ మండలంలో ఒక్క గింజ కూడా కొన్న పరిస్థితి లేదు. ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటిగా ఉందని, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే దగా చేసే విధంగా వ్యవహరిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఇదే రోజుల్లో బస్తా ధాన్యం రూ.2200కు కొనుగోలు చేసిన వ్యాపారులు ఇప్పుడు రూ.1400 రూపాయలకే అడుగుతున్నారని, ప్రభుత్వం ధర రూ.1740 రూపాయలు ఉన్నప్పటికీ చేసేదిలేక 1400 రూపాయలకే అమ్ముకోవాల్సి వస్తోందని అంటున్నారు.

రామకూరు గ్రామంలో ఆరుబయట ఆరబోసిన ధాన్యం

రైతులతో ప్రభుత్వం దోబూచులాట

రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు.

ప్రభుత్వం ధాన్యం రైతులతో దోబూచులాడుతోంది. ఒక వైపు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పి, మరోవైపు రైతులను దగా చేస్తోంది. కొనుగోలు కేంద్రాలను సక్రమంగా ఏర్పాటు చేయకుండా, ఏర్పాటు చేసిన చోట కూడా ధాన్యం సక్రమంగా కొనకుండా రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. దీనివల్ల ఎకరాకు 12 వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేసి.. రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని మొత్తాన్ని కొనుగోలు చేయాలి.

పెట్టుబడి పెరిగింది..

మానం హరిబాబు, రైతు, రామకూరు

ఈ సంవత్సరం మాగాణి సాగులో పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది. పెట్టుబడి మొత్తం ఎకరాకు 41,500 రూపాయలు అవుతుందని, కౌలు 20 వేల రూపాయలు కలుపుకొని మొత్తం 61, 500 రూపాయలు అవుతుందని అన్నారు. ప్రభుత్వానికి అమ్ముకుంటే రైతు బైటపడతాడని, ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటే నష్టాల పాలనని అన్నారు.

ప్రభుత్వం కొనకుంటే భారీ నష్టమే..

కొల్లూరి కంచవర్ధన్, రైతు, రామకూరు.

తాను ఈ సంవత్సరం 15 ఎకరాలు కౌలు భూమి సాగు చేశానని, కౌలు మొత్తం ముందు కట్టి భూమి సాగు చేశానని రామకూరు గ్రామానికి చెందిన రైతు కొల్లూరి కంచవర్ధన్ చెప్పారు. ఈ 15 ఎకరాలు సాగుకు గాను ఏడు లక్షల రూపాయలు అప్పు చేశానని, రెండు రూపాయలు వడ్డీ చొప్పున అప్పు తెచ్చానని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోతే ఈ సంవత్సరం భారీగా నష్టాలు చూడాల్సి వస్తుందని అన్నారు.

ధర లేక నష్టపోతున్నాం..

కొల్లా నాగేశ్వరరావు, రైతు, రామకూరు.

గత సంవత్సరం తుఫాను వల్ల పట్ట నష్టపోయామని, ఈ సంవత్సరం ధర లేక నష్టపోతున్నామని రామకూరు గ్రామానికి చెందిన రైతు కొల్లా నాగేశ్వరరావు అన్నారు. తనకు సొంత భూమి మూడు ఎకరాలు ఉందని ,12 ఎకరాలు కౌలుకు తీసుకొని మొత్తం 15 ఎకరాలు సాగు చేశారని చెప్పారు. గత సంవత్సరం ఇదే రోజుల్లో బస్తా 2200 రేటు పలకగా,ప్రైవేట్ వ్యాపారులు ఇప్పుడు 1400కే అడుగుతున్నారని, రైతుల దగ్గర ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.